

## ప్రజల గుండెల్లో సీఎం కేసీఆర్ పథకాలు

- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల
- తాటిపర్తి నుంచి ఇంటింటి ప్రచారం ప్రారంభం



బోరోనిగుట్ట తండాలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

భూత్పూర్, అక్టోబర్16: ప్రజల గుండెల్లో సీఎం కేసీఆర్ పథకాలు నాటుకు పోయాయని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. సోమవారం మండలంలోని తాటిపర్తిలో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. అనంతరం పెద్దతండాలో, కొర్లొంపుతండా, బోరోనిగుట్ట తండాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు తండాల్లో మంగళహారతులు, బతుకమ్మలతో ఆహ్వానం పలికారు. గిరిజన వేషాధారణలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈసారి కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, సర్పంచులు వెంకటయ్య, వెంకటమ్మ, యాదయ్య, సాలి, ముడా డైరెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, సత్తూర్‌నారాయణగౌడ్, గిరిజన, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధికే బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

భూత్పూర్, అక్టోబర్16: సీఎం కేసీఆర్ ప్రకటించిన మానిఫెస్టో పేదల అభివృద్ధి కోసమేనని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ ఇంట్లో విలేకరులతో మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ మానిఫెస్టోను విమర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మానిఫెస్టోను కాపీ చేశారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఆరు సూత్రాలు పథకాన్ని కర్ణాటకలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి బీమా ప్రకటించడం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరేశ్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, ముడా డైరెక్టర్ సాయిలు, కో ఆప్షన్ సభ్యుడు అజీజ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, నర్సింహులు, గడ్డంరాములు, సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాలకు మేలు



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

మదనాపురం, అక్టోబర్ 16: త్వరలో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన ఎన్నికల మానిఫెస్టో అన్నివర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని ఎంపీపీ పద్మావతి అన్నారు. సోమవారం తన నివాసంలో మండల నాయకులతో కలిసి ఎంపీపీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ వచ్చాక మన బతుకులు మారాయని, తెలంగాణ రాష్ట్రం, దేవరకద్ర నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. జెడ్పీటీసీ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. దేవరకద్ర నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్, మంత్రుల సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గెలుపు తథ్యమని, లక్ష మెజారిటీతో గెలిపించుకునేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, నాయకులు గోపిస్వామి, వెంకట్‌నారాయణ, శంకర్‌యాదవ్, నాగన్నయాదవ్, తిరుపతయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మార్కెట్ డైరెక్టర్ సత్యంయాదవ్, యూత్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధే సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో

- ప్రభుత్వ పథకాలను గడపగడపకూ తీసుకెళ్తాం
- వనపర్తి జెడ్పీవైస్ చైర్మన్ వామన్ గౌడ్



విలేకరులతో మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

కొత్తకోట, అక్టోబర్16: సీఎం కేసీఆర్ 2023 ఎన్నికల మ్యానిఫెస్టో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టారని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ మహిళలకు మ్యానిఫెస్టోలో ప్రాధాన్యత కల్పించారని, ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమా ద్వారా 93లక్షల మంది తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి లబ్ధిచేకూరుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు 65ఏండ్లలో ఎందుకు అమలు చేయలేదని, మేము ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో కాపీ అనడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కొండారెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీను, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, వైస్ ఎంపీపీ శ్రీను, బాలనారాయణ, గుంతమల్లేశ్, అల్లాబాషా, ఆలీ, శ్రీనుజీ, సుభాశ్, సయ్యద్ లాలు, కిరణ్, అమర్, కల్యాణ్, అనిల్ పాల్గొన్నారు.

## కాపీ కొట్టారనడం సిగ్గుచేటు

- సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ అవగాహన ఉన్నది
- విలేకరుల సమావేశంలో ఎంపీపీ, జెడ్పీటీసీ

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 16: కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను కాపీ కొట్టారని ఆ పార్టీ నాయకులు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని అడ్డాకుల ఎంపీపీ నాగార్జునరెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి దుయ్యబట్టారు. అడ్డాకుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో సోమవారం వారు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్రం, ప్రజల ప్రరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉన్నదని, అందుకే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 2014, 2018 ఎన్నికలలో మ్యానిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశం మొత్తం అమలు చేయాలని ఓ వైపు చూస్తుంటే మరో వైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు వింత సంస్కృతి అవలంబిస్తూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను కాపీ కొట్టారనడం సిగ్గుచేటని విమర్శించారు. సంపద పెంచి సంక్షేమ పథకాల రూపంలో పేదలకు పంచాలన్నదే బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సంకల్పమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను సబండ వర్గాలకు మేలు జరిగేవిధంగా తయారు చేసిన సీఎం కేసీఆర్‌కు జెడ్పీటీసీ పాదాభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహెమూద్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అడ్డాకులలో విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

## అందరికీ మేలు కలిగేలా ప్రణాళిక



మూసాపేటలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ, పార్టీ అధ్యక్షుడు

మూసాపేట, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజలందరికీ మేలు చేకూరుతుందని జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, పార్టీశ్రేణులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారు స్థానిక నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలందరూ స్వాగతిస్తూ సీఎం కేసీఆర్‌కు మద్దతూ పలుకుతున్నారని చెప్పారు. మంచి చేసే బీఆర్ఎస్‌కు ప్రజలు మద్దతుగా ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలనే నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు జమీర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాములు, కొండయ్య, లక్ష్మణ్, బుగన్న, శ్రీహరి, అనిల్‌కుమార్‌రెడ్డి, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

- *జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణమ్మ*

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 16: తెలంగాణలో పేదరికాన్ని పూర్తిగా రూపుమాపేందుకు వారి ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ పేర్కొన్నారు. సోమవారం చిన్నచింతకుంట మండల కేంద్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ రూపొందించిన మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవసరాన్ని బట్టి మరిన్ని పథకాలు రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో విజయం సాధించబోతుందన్నారు. కేసీఆర్ రూపొందించిన మ్యానిఫెస్టో విడుదల అనంతరం ఇతర పార్టీల నాయకులకు చమటలు పడుతున్నాయన్నారు. పార్టీలకతీతంగా అర్హులకు పథకాలన్నీ వర్తించే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలకు కేసీఆర్‌పై పూర్తి విశ్వాసం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోటరాము, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, బాలరాజు, యాకోబ్, మధుసూదన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చింతకుంటలో మాట్లాడుతున్న స్వర్ణమ్మ

## కురుమూర్తి ఆలయ హుండీ లెక్కింపు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 16: చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్ సమీపంలో సప్తగిరులలో కొలువైన కురుమూర్తి స్వామి నిత్యపూజలతో విరాజిల్లుతున్నాడు. సోమవారం ఈవో మదనేశ్వర్‌రెడ్డి, దేవదాయ పర్యవేక్షకుడు శ్రీనివాస్, పాలక మండలి అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో హుండీని లెక్కించారు. హుండీ ఆదాయం రూ.2,45,779 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. అదేవిధంగా రంగులరాట్నం నిర్వహణకు నిర్వహించిన బహిరంగ వేలంలో కృష్ణకు చెందిన సత్యనారాయణ రూ.18లక్షల80వేలు పాడి దక్కించుకున్నాడు. ఈ డబ్బును ఆత్మకూర్ బ్యాంకులో డిపాజిట్ చేసి, ఆలయ అభివృద్ధికి ఉపయోగించనున్నట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో పాలక మండలి సభ్యులు నాగరాజు, భక్తులు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి సేవాసమితి మహిళలు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

ఆత్మకూరు, అక్టోబర్ 16: రైలు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని దేవరపల్లిలో చోటుచేసుకున్నది. అదే గ్రామానికి చెందిన గొల్ల మొగిలయ్య (43) వ్యవసాయ పొలానికి వెళ్లేందుకు రైలుపట్టాలు దాటుతుండగా రైలు ప్రమాదానికి గురయ్యాడు. కాచిగూడ నుంచి తిరుపతికి వెళ్లే వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. గ్రామస్తులు రైల్వే పోలీసులకు సమాచారమందించారు. మొగిలయ్యకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ ఆధ్వర్యంలో మృతదేహాన్ని ఆత్మకూరు సర్కారు దవాఖానకు తరలించి పంచనామా నిర్వహించారు.

## ప్రభుత్వ దవాఖానలో కాన్పు సురక్షితం

కోస్గి, అక్టోబర్ 16: ప్రభుత్వ దవాఖానలో ప్రసవిచడం సురక్షతమని డాక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం కోస్గి ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ అనుదీప్, డాక్టర్ గాయత్రి ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన 50పడకల దవాఖానలో రెండు సాధారణ కాన్పులు చేసినట్లు తెలిపారు. గోవింద్‌పల్లికి చెందిన లావణ్య అన్నిసౌకర్యాలు ఉన్నాయి డాక్టర్లు ఎంతో మంచిగా వైద్యం అందిచరన్నారు.

## తనిఖీలో రూ.3.84లక్షలు పట్టివేత

మక్తల్‌టౌన్,అక్టోబర్16: వాహనాల తనిఖీలో భాగంగా రూ.3లక్షల 84వేల 100ను స్వాధీనపర్చుకున్నట్లు సీఐ రామ్‌లాల్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మక్తల్ నుంచి కృష్ణకు వెళ్తున్న కొత్తపల్లికి చెందిన రవికుమార్ వాహనంలో రూ.2లక్షలు, వడ్వాట్‌కు చెందిన ఎదిరే కిరణ్ వాహనంలో రూ.లక్షా29వేలు, మరోవ్యక్తితో 54వేల 400లను సరైన ఆధారాలు లేకపోవడతో స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. నగదును సీజ్‌చేసి, గ్రీవియన్స్ కమిటీ ఎదుట హాజరు పర్చనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై పర్వతాలు ఉన్నారు.

***దేవరకద్రలో రూ.17 లక్షలు స్వాధీనం***

దేవరకద్ర, అక్టోబర్ 16: దేవరకద్రలోని అమ్మాపూర్ క్రాస్‌రోడ్డు సమీపంలో సోమవారం సాయంత్రం ఎస్సై వెంకటేశ్ తనిఖీ చేస్తుండగా.. కౌకుంట్ల మండలం పేరూర్‌కు చెందిన రాజగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి బైక్‌పై రూ.15లక్షలు, పట్టణానికి చెందిన మరో వ్యాపారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో రూ.2,11,800 స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ముమ్మరంగా తనిఖీలు

ఊట్కూర్, అక్టోబర్ 16: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలోని చెక్‌పోస్టు ప్రధాన రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. పేట, మక్తల్ వైపు వెళ్లే వాహనాలను నిలువరించి క్షుణ్ణంగా సోదాలు చేశారు. ఎస్సై గోకారి మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వాహనాల్లో ప్రయాణించేవారు రూ.50వేల కంటే ఎక్కువ మొత్తంలో నగదును తరలించరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటివారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. నగదు, మద్యం రవాణాకు పాల్పడితే సీజ్ చేస్తామని తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.